నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 06 ఆగస్టు 2025 - పేజీలు 8





# సృష్టి గుంటూరులో వ్యవహారం





## 35 వయస్సుల లోపు ఆడబిడ్డలే టార్గెట్

- గుంటూరులో టెస్ట్ ట్యూబ్ బేబీ వ్యవహారంలో ఫెర్టిలిటీ సెంటర్ల దందా
- అర్ధరాత్రి వేళల్లో మూడు దఫాలుగా ఇంజక్షన్ లు
- అక్రమంగా అండాల సేకరణ, నిల్వ
- మొద్దు నిద్రలో గుంటూరు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ..!

ఆడతనానికి అమ్మతనం ఓ కమ్మని తనం.. కానీ నేటి ఆధునిక సమాజంలో బిజీ బిజీ జీవితాలతో యువత తమ జీవితాలను సాగిస్తున్నారు.. అటు వృత్తి వ్యాపారాల్లో టెన్షన్ తో, ఇటు జీవన శైలీ, తీసుకునే ఆహారపు అలవాట్ల మార్పుల లోపల కారణంగా సంతాన సాఫల్యం పొందడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో అలాంటి వారిని ఆసరాగా చేసుకుని కొన్ని సంతాన సాఫల్య కేంద్రాలు దనార్జనే పరమావాదిగా చేసుకొని అందిన కాడికి కాసులను గుంజుకునే పనిలో పడ్డారు.. ఇటీవల హైదరాబాద్ వంటి నగరంలో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫియా వైజాగ్, విజయవాడ అనంతరం ఏ జిల్లాలో కూడా లేని ప్రైవేట్ అస్పత్రులు గుంటూరు జిల్లాలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.. పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి సంతానం లేని దంపతులు గుంటూరు సంతాన సాఫల్య కేంద్రాలకు వస్తున్నారని అక్కడి సిబ్బంది చెప్పుకొస్తున్నారు.

3లో..

## బీజేపీ పాలనపై ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ



- 13,14,15 తేదల్లో ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వెల్లడి
- తొలిసారి గుంటూరు పర్యటనలో అనూహ్యస్పందన

గుంటూరు మేజర్ న్యూస్ : బీజేపీ పార్టీకి గుంటూరు నగరం పుట్టిన ఇల్లు లాంటిది. 1912లో ఏపీకోసం కొండా వెంకటప్పయ్య పోరాటంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్రం తీసుకువచ్చిన వచ్చిన పార్టీ కాంగ్రెస్ అయితే అదే కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేసిన కొండా వెంకటప్పయ్య కృషితో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 3లో..

గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి కొంతమంది ఉద్యోగులను డిప్యూటేషన్ల మీద పంపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డైట్స్, ఎంఈఓ, పాఠశాలల్లో పని చేయాల్సిన ఉద్యోగులను విద్యాశాఖ అధికారి తన కార్యాలయాల్లో నియమిస్తున్నట్లు తెలుస్తోంది. తన అవినీతితో నిబంధనలకు పాతర వేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు అనేక ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అక్కడే వేలాది రూపాయలు విద్యార్థుల దగ్గర వసూలు చేస్తూ అవసరం లేని పాఠ్యపుస్తకాలను అంతగడుతున్నారు, ఈ విషయంలో విద్యాశాఖ అధికారి మౌనంగా ఉంటున్నారనే. వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.



## విద్యాశాఖ కార్యాలయంలో గుప్పుమన్న
# అవినీతి కంపు

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒకే తీరు
- మీరెంతచెప్పినా మేము మారమంతే.!
- మా రూటే సపరేట్
- ప్రైవేటు కళాశాలలో పుస్తకాల షాపులు తెరిచిన పట్టించుకోరు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: ఉద్యోగులను వేధించడం, చేతులు తడిపితే డిప్యూటేషన్లు సృష్టించడం, దండిగా డబ్బులు పడితే బదిలీలు చేయటం, వ్యతిరేకంగా మాట్లాడితే ట్రాన్స్ఫర్లు చేయడం ఇక్కడ సర్వసాధారణం అయిపోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేని పరిస్థితులు ఈ రెండు జిల్లాల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో జరగడం శోచనీయం....

మిగతా 3లో..

# ఇళ్లకు స్మార్ట్ మీటర్లు వద్దు

**– విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలంలో రెంటపాళ్ల, ఫణిదం,కందులవారి పాలెం గ్రామాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సచివాలయాల్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక సత్తెనపల్లి కన్వీనర్ పెండ్యాల మహేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం మాట తప్పి మోయలేని విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపి నమ్మకద్రోహం చేసిందని విమర్శించారు. అవినీతిపరుడు గౌతమ్ ఆదాని రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులను భయపెట్టి ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు పెడుతున్నాడని, అందుకు కూటమి ప్రభుత్వం అనుమతి ఎందుకు ఇచ్చిందని ప్రశ్నించారు? 2023 జూలై రెండవ తేదీన నెల్లూరులో నారా లోకేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండని పిలిపిచ్చారని, ఆ పిలుపుకు నేడు కట్టుబడి ఉన్నారా లేదో ప్రజలకు తెలపాలని కోరారు. విద్యుత్ వాడుకున్న మూడు ఏళ్ల తర్వాత లోటు వచ్చిందనే పేరుతో ట్రూ అప్, సర్దుబాటు చార్జీలతో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, సంవత్సరకాలంలోనే 15,450 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపి ప్రజల జేబులు లూటీ చేసిందని అన్నారు. ఇవి చాలవన్నట్లు 2019 నుండి 2024 కాలంలో మరో 12,771 కోట్లు విద్యుత్ ఆదాయలోటు వచ్చిందని దీన్ని భర్తీ చేసేందుకు మరో బాదుడు కు రెడీ అవుతుందని అన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తును కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలను సాగనివ్వకుండా ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ప్రజలు మోయలేని విధంగా ఉన్న ట్రూ అప్ ఇంధన సర్దుబాటుచార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలి. పెను భారంగా మారబోతున్న విద్యుత్ ఛార్జీల బారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారికి ప్రజా సంఘాల అండగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రావూరి పూర్ణచంద్రరావు, షేక్ హుస్సేన్ సా, బొల్లేపల్లి రామారావు, జై భగత్,ఎం శివరావు, అనూష,సుజాత, అమూల్య, వీరబ్రహ్మం, తాతారావు,మరియదాసు, చలువాది లక్ష్మీనారాయణ, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై చైర్పర్సన్ ఆగ్రహం




**తెనాలి, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్యం నిర్వహణలో అధికారుల తీరుపై మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని నాలుగవ వార్డులో పాటిశుధ్య నిర్వహణను ఆమె మంగళవారం పరిశీలించారు. రోడ్లపై వ్యర్థాలు, మురుగులారుదల అస్తవ్యస్తంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. కార్యక్రమంలో టీపీవో సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని ఆరు లక్షల రూపాయలతో ఆధునికరణ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయాన్ని ఆరు లక్షల రూపాయల నిధులతో ఆధునికీకరణకు శ్రీకారం చుట్టారు నూతనంగా ఏర్పాటు చేసిన క్యాబిన్ ను మండల పరిషత్ అధికారులు, రాజకీయ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, కార్యాలయ.ఏవో చంద్రమోహన్, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిడుగురాళ్ల తాసిల్దార్ జె.మధుబాబుకు విజ్ఞాపన పత్రం అందజేసిన జర్నలిస్టులు

**– అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు తక్షణమే మంజూరు చేయాలి**
**– ఏపీయుడబ్ల్యుజే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుత్తా పేరయ్య**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఏపీయుడబ్ల్యుజే డిమాండ్స్ డే లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు పిలుపు మేరకు పిడుగురాళ్ల లో ఏపీయుడబ్ల్యుజే ప్రెస్ క్లబ్ తరఫున తహసిల్దార్ జె,మధుబాబు కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనం గా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఇంటి నివేసన స్థలాలు కేటాయిం చాలని,భీమా సౌకర్యం కల్పించాలని జర్నలిస్టుల కోరికలను వెంటనే అమలుపరిచేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే పిడుగురాళ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుత్తా పేరయ్య, మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుత్తా పేరయ్య, కార్యదర్శి షేక్ రంజాన్ వలి, ట్రెజరర్ చిన్న, సభ్యులు మల్లం శెట్టి లక్ష్మణరావు, కొమ్ము మహేష్, గుదే నరసింహారావు, నెమలి రెడ్డి, షేక్ కరీముల్లా, చారి, దీకొండ రామారావు, షేక్ బాషా, మధుబాబు, నాగేంద్రరావు, నాయక్, కోటి నవీన్, ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపాలు బిడ్డకు అమృతతుల్యం

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తల్లిపాలు బిడ్డకు అమృతతుల్యమని జిల్లా మలేరియా అధికారి మురళి కృష్ణ సుబ్బరాయణం పేర్కొన్నారు. స్థానిక తెనాలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం సుల్తానాబాద్, పినపాడు, మారిసుపేటలలోని పట్టణ ఆరోగ్యకేంద్రాల వార్డు హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలతో ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిపాల విశిష్టతను వివరించారు. పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ యలవర్తి రాంబాబు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున జాతీయ నులి పురుగుల నివారణదినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమేష్, తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అధికారి అందె బాలచంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, పైలేరియా సూపర్వైజర్ తిరువీధుల శివరామ ప్రసాద్,హెల్త్ విజిటర్ కంపా సరోజిని, తుళ్లూరు పద్మావతి, తాడిబోయిన లక్ష్మణ బాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి : ఏపీయూడబ్ల్యూజే నిరసన




**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్స్ డే పేరుతో చేపట్టిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనగా కొత్తపేటలోని తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ అక్కడ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు చందు సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయినప్పటికీ కొత్త అక్రిడేషన్లు మంజూరు చేయకుండా పాత వాటినే రెన్యువల్ చేస్తూ వస్తోందని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు లేకపోవడం వల్ల ఆరోగ్య భీమా పొందలేకపోతున్నారని అన్నారు. అట్లాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కెవి గోపాలకృష్ణను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసిల్దార్ గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి యం గోపీచంద్, నాయకులు చొప్పర సుధాకర్, బి మురళీకృష్ణ, మార్కండేయులు, బి కమలాకర్, బొల్లిమంత కృష్ణ, సిద్దుల సాయినాథ్, కంకిపాటి రమేష్ కుమార్, ఎల్ వెంకటేశ్వరరావు, ఆలపాటి సుధీర్, ఏవి రమణ, మణికాంత్, వేమూరి రవి కుమార్, మైలా అప్పారావు, ప్రసాద్, గల్లె కృష్ణ, భాస్కర్, బి విజయరాజు, చినరాజా, శ్రీనివాస చక్రవర్తి, గరిక మధు పాల్గొన్నారు.



# కెఎల్‌యులో ప్రాజెక్టులు, స్టార్టప్‌లపై విద్యార్థులకు అవగాహన

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో వై 24 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్టులను, స్టార్టప్ లను ఎలా రూపొందించుకోవాలనే అంశం పైన ప్రముఖ వ్యాపార నిపుణురాలు, బహుళ బ్రాండ్ల స్థాపకురాలు, మహిళా అభివృద్ధి కోచ్ స్వేత డి ఆర్యా ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ (సాక్) సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉదయం, మధ్యాహ్నం రెండు భాగాలుగా నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు సృజనాత్మక ఆలోచనల నుండి సామాజికంగా ప్రభావవంతమైన వ్యాపార నమూనాల రూపకల్పన వరకు ప్రేరణను అందించింది. ఈ సందర్భంగా స్వేత డి ఆర్యా విద్యార్థులను ప్రేరేపించేలా తమ జీవన ప్రయాణాన్ని, తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. తన కుటుంబంలో మహిళలు పనిచేయకూడదన్న అభిప్రాయాన్ని ఎదుర్కొంటూ, గృహిణిగా పది సంవత్సరాలు గడిపిన తర్వాత కూడా ఆమె తన సృజనాత్మకతను కోల్పోకుండా హెరిటేజ్ జ్యూవెలరీను రీమోడెల్ చేయడం ద్వారా తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆమె స్థాపించిన మూడు బ్రాండ్లు రియాష్ ఫైన్ జ్యూవెల్స్, రియాష్ చాందీ, రియాష్ రిగాలియా వంటి పలు బ్రాండ్ల పేరులతో ఆమె వ్యాపారాలు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆలోచనలు వస్తాయి. కానీ వాటిని అమలు చేయడమే ముఖ్యమైనదని అన్నారు. త్వరగా విజయాన్ని ఆశించకుండా, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, పరిశోధన చేసి, స్థిరమైన వ్యాపార నమూనాను రూపొందించాలని ఆమె హితవు పలికారు. ఆమె ప్రసంగంలో ఆమె అబివృద్ధి ప్రయాణం, వ్యాపారంలో ఎదురైన సవాళ్ళు, సమాజానికి ఉపయోగపడే విధంగా సమస్యలకు పరిష్కారాలు రూపుదిద్దుకోవడంపై ప్రాముఖ్యతను చూపారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి. సాయివిజయ్ వై-24 బ్యాచ్ సోషల్ ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా నిర్వహించినట్లు సాయి విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఎ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్. వెంకట్రామ్, డాక్టర్. రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



# విద్యాశాఖ కార్యాలయాల్లో గుప్పు మంటున్న అవినీతి కంపు

**మొదటిపేజి తరువాయి**

గుంటూరు జిల్లా పరిధిలోని డైట్సు, ఎంఈఓ ఆఫీస్లు, పాఠశాలలో పనిచేయాల్సిన ఉద్యోగులను జిల్లా విద్యాశాఖ అధికారి డిప్యూటేషన్ మీద తన కార్యాలయంలో నియమించుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో నిబంధనలకు పాతర వేస్తున్నారు. స్వలాభాపేక్షతో డిప్యూటేషన్ తంతు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు నియమించుకుంటున్నారని సమాచారం.. కార్యాలయంలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగులు ఆమెతో మాట్లాడాలంటేనే వణికి పోతున్నారనే విమర్శ కూడా ఉంది. అంతేకాదు ప్రైవేట్ పాఠశాల పట్ల ఆమె ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. పలు పాఠశాలల యాజమాన్యం రెండో తరగతి నుండి పదో తరగతి చదివే విద్యార్థుల వరకు సొంతంగా పాఠశాలల్లోనే పుస్తకాల షాపులు ఓపెన్ చేసి ఒక్కొక్క తరగతికి, ఒక్కొక్క విద్యార్థికి రూ 8 వేల నుండి రూ.9 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నా విద్యాశాఖ అధికారి ఏమాత్రం పట్టించుకోవటం లేదనే విమర్శలు తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. పలు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఇందుకోసం పెద్ద మొత్తంలో మామూలు బుట్ట చెబుతున్నారు. కింది స్థాయి నుంచి సూపర్నెంట్ స్థాయి వరకు ఉద్యోగులను ఆమె ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుందని విమర్శలు లేకపోలేవు. కింది స్థాయి ఉద్యోగులు ఆమె అసహ్యానికి గురై తీవ్రంగా మనోవేద చెందుతున్నారనే విమర్శ ఉంది. ఈ డి ఈ ఓ మాకొద్దు మహాప్రభు అంటూ కార్యాలయ సిబ్బంది వాపోతున్నారు. గుంటూరు పరిధిలోని ఉర్దూ డిఐ కార్యాలయంలో విధులు నిర్వహించే ఒక జూనియర్ అసిస్టెంట్ ను నిబంధనలకు విరుద్ధంగా ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీసీగా నియమించుకున్నట్లు పలువురు కార్యాలయ ఉద్యోగులు చెబుతున్నారు. ఇక్కడ అవినీతి జరిగినట్లు చెబుతున్నారు. . గతంలో కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహించిన ఒక ఉద్యోగిని కూడా ఇబ్బందులు అడ్డట్లు చెబుతున్నారు. తరచూ దూషణ పర్వం కూడా కొనసాగుతోందని ఇక్కడ ఉద్యోగులు చెప్పటం విశేషం. పల్నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సదరు డీఈఓ విచిత్రమైన పోకడలకు పోతోందని అక్కడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డైట్ లో విధులు నిర్వహించాల్సిన జూనియర్ అసిస్టెంట్ , ఆఫీసు అటెండర్ను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీసులో నియమించుకోవటం వివాదంగా మారింది..కావాలని ఆమె ప్రయోజనాల కోసం సీసీగా నియమించుకున్నారని విమర్శ వస్తున్నాయి. అటెండర్ను ఆఫీసులో డిప్టేషన్ పై నియమించుకునేందుకు ఉత్తర్వులు ఇవ్వటము ఆమె అవినీతికి తార్కాణంగా నిలిచింది. కార్యాలయంలోని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారికి ఏమాత్రం తీసిపోకుండా వ్యవహరిస్తోందని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కూడా తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఇక్కడ కూడా పూర్తిస్థాయి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తున్న డీఈవో ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మామూళ్ల. వ్యవహారాన్ని చక్కగా చక్కబెట్టుకుంటున్నారు.

- నిబంధనలకు విరుద్ధంగా కావాలనే కొంతమంది ఉపాధ్యాయులను ఫారెన్ సర్వీస్‌లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహించేందుకు నియమించు కుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.
- ఉపాధ్యాయ వృత్తిలో సర్వీసులు తక్కువ అనుభవం ఉన్న కొందరిని కావాలని నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన నోటిఫికేషన్ లేకుండా వారిని నియమించుకుంటున్నట్లు పలువురు చెబుతున్నారు. వారితో విధులు చేయిస్తూ నిధులు సమకూర్చుకుంటున్నారని యూనియన్ వర్గాలు గుసగుసలాడుతున్నారు.
- పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏడిగా విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి ఈ జిల్లాకు వచ్చినప్పటి నుంచి విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతున్న పరిస్థితులు చూసి అవాక్కవుతున్నట్లు తెలిసింది. ఈ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, బాధ్యతారాహిత్యాన్ని గుర్తించి ఉన్నతాధికారులు లోతైన విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూస్తాయని ఈ కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు.
- గుంటూరు, పల్నాడు జిల్లాలలోని విద్యాశాఖ కార్యాలయాలపై తగు విచారణ చేపట్టిన వాస్తవాలు వెలుగు చూస్తాయని చెబుతున్నారు.
- పల్నాడు జిల్లాలో పాఠశాలలు నడిపించు కోవటానికి ఉపాధ్యాయు. లు లేకపోతే ఈ రెండు జిల్లాల విద్యాశాఖ అధికారియాలయాల్లో. ఆమ్యామ్యాలుచెబితే చెబితే డిప్యూటేషన్లు కూడా వేస్తున్నారు అనే ఆరోపణ బలంగా వినబస్తోంది.
- నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగస్తులను వేధింపులకు గురి చేస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ యూనియన్‌లు, సదర కార్యాలయంలోని ఉద్యోగులు కోరుతున్నారు. .
- ముఖ్యంగా ఈ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో గత 15 సంవత్సరాల నుంచి అటెండర్ స్థాయి నుంచి సూపర్నెంట్ స్థాయి వరకు విధులు నిర్వహించే కొంతమంది ఉద్యోగులు గుంటూరు జిల్లాను విడవకుండా గత 15 సంవత్సరాలుగా ఇదే జిల్లాలో పాతుకు పోయి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణ కూడా వివరిస్తున్నాయి.

గుంటూరు, పల్నాడు జిల్లాలోని పాఠశాల విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ వారి సర్వీసు ప్రారంభం నుంచి వివిధ హోదాలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగస్తులందరి నియామక ఉత్తర్వులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని యూనియన్ వర్గాలు చెబుతున్నారు. అటెండర్ స్థాయి నుంచి సూపర్నెంట్ కేడర్ వరకు ఈ జిల్లా వదలకుండా గబ్బిలాల్లో పట్టుకుని వేలాడబడుతున్న ఉద్యోగులు ఎంతో అవినీతికి పాల్పడుతున్నారని చెబుతున్నారు. ఇచ్చాను జరిపి శాఖాహితమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బీజేపీ పాలనపై ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ

**మొదటిపేజి తరువాయి**

పివిఎన్ మాధవ్ పర్యటనకు భాజపా శ్రేణులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గుంటూరు పర్యటనలో భాగంగా నగరానికి వచ్చిన పివిఎన్ మాధవ్ కు భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతరావు ఆధ్వర్యంలో నగరంలోని చిల్లీస్ డాబా నుంచి శ్రీ కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున భాజపా నాయకులు కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మాధవ్ కు స్వాగతం పలికారు ఈ సందర్భంగా తీన్మార్ డబ్బులు గిరిజన సాంప్రదాయ నృత్యాలు పార్టీ జెండాలను చేత భూని హర్షద్వానాల నడుమ స్వాగతం పలికారు ద్విచక్ర వాహనాల ర్యాలీ ఆకట్టుకుంది జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్ష్యుడు నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ 40మండలాలు,130పోలింగ్ బూత్ లు రాజధాని అమరావతి ఉన్న జిల్లా గుంటూరు బీజేపీ నూతన సారధి మాధవ్ సారథ్యంలో పార్టీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి అని హర్షం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ జిల్లాకు బీజేపీ నూతన రథసారథి మాధవ్ రావడం ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీకి నూతన రథసారథి మాధవ్ 1983నుంచి తొలిగా పోటీచేసి, విజయాలు సాధించారు. అక్కడనుంచి టీడీపీ పార్టీతో 5సార్లు కలసి పొత్తుతో ఎన్నో విజయాలు సాధించాం అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షుడు గా గుంటూరు పల్నాడు పర్యటన విజయవంతంగా పూర్తి చేసాం.దేశంలో 21రాష్ట్రాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలన కొనసాగిస్తోంది. దేశంలో బీజేపీ పాలనపై ప్రజలలో ఆదరణ రోజురోజుకూ పెరిగిపోతుంది.రాష్ట్రంలో నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని గుర్తు చేస్తూ బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి చెప్పాలని కోరారు. ఆగస్ట్15న అమృత మహోత్సవ పేరుతో జాతీయ జెండా పట్టుకొని13,14,15 తేదీన ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు కు అన్యాయం జరుగుతుందని కొంతమంది అనడం చూస్తే బాధగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిలో అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి,జోనల్ ఇంచార్జి సన్నారెడ్డి దయాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర హెడ్ క్వార్టర్ ఇన్చార్జి మకుటం శివ, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, పార్లమెంటు కన్వీనర్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శనక్కాయల అరుణ, యడ్లపాటి స్వరూప రాణి,తులసి రామచంద్ర ప్రభు, ఈదర శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధార సాంబయ్య, సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు,నేరెళ్ల మాధవరావు, రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్, సెల్ కన్వీనర్స్ తోట రామకృష్ణ, గాజుల వెంకయ్య నాయుడు, కొక్కెర శ్రీనివాస్, రాష్ట్ర సెల్ కొకన్వీనర్స్ గంగాధర్, రాజేష్ నాయుడు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విట్టల్, అబ్దుల్ ఖుదూస్, మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవనీత్ కృష్ణారెడ్డి, అవుల నాగేంద్ర యాదవ్, నాయకులు డాక్టర్ ఉమాశంకర్ చరక కుమార్ గౌడ్, వై. వి. సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, గుంటూరు రూరల్ మండల అధ్యక్షులు కంచర్ల రాజేష్, మండల జిల్లా ఉపాధ్యక్షులు,కార్యదర్సులు, కోశాధికారి, మండల కమిటీ, బూత్ కమిటీలు పాల్గొన్నారు.



# గుంటూరులో “సృష్టి” వ్యవహారం..?

**నేటిదినపత్రిక సూర్య, గుంటూరు /పల్నాడు జిల్లాబ్యూరో:** సృష్టి వ్యవహారం గుంటూరు జిల్లా కు తాకిందా..? అంటే అవుననే సమాధానం వస్తుందంటున్నారు. సంతాన సాఫల్య కేంద్రాల డాక్టర్లు 23 నుండి 35 వయసు మధ్యలో వున్న ఆడబిడ్డలని టార్గెట్ గా చేసుకొని వారికీ డబ్బులు ఆశ కల్పించి వారి అండాలను సేకరించి వాటిని అక్రమంగా భద్రపరచడం గుంటూరు నగరంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక మహిళ నుండి ఒకసారి మాత్రమే అండాలను సేకరించాలని అది కూడా ఏడు అండాలను మాత్రమే అని “నేటిదినపత్రిక సూర్య” కు చెప్పారు. కానీ గుంటూరు నగరంలో విచ్చలవిడిగా అండాలను సేకరించి వాటిని ఫ్రీజ్ చేసి సంతానం లేని మహిళలకు అధిక ధరలకు వెచ్చించి వారి అండాశయంలోకి ప్రవేశపెడుతునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లో కొన్ని కేసుల్లో ఇటువంటి మోసాలు బయటపడ్డ విషయాలు విధీతమే. అప్పటినుండి ప్రజలలో నగరంలో వున్న ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రాలపై అనుమానాలు వ్యక్త పరుస్తున్నారని సమాచారం. కాగా ఇదే తరహాలో గుంటూరు లో ఉన్న రెండు ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రాలలో ఆడబిడ్డలకు డబ్బులు ఆశ కల్పిస్తూ వారిద్వారా విచ్చలవిడిగా అండాలను స్వీకరించి నిల్వ చేసి ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సేకరించిన అండాలను నిల్వచేసి ఇతరులకు విక్రయించడం నేరం అయినప్పటికీ నగరపాలక సంస్థలో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోందని ఆరోపణ.

**రాత్రి వేళలోనే ఇంజక్షన్లు..** పిల్లలు లేని ఆడబిడ్డలనే వ్యాపారంగా మలచుకుంటున్నారు. ఆ కేంద్రాలలో పనిచేసే సిబ్బంది తోటి పరిచయస్తులను పిలిపించుకొని తమ బేరాలను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. అండాల వృద్ధి కోసం మూడు దఫాలుగా ఇంజక్షన్ లు ఇచ్చి వారికి 20 నుండి రూ.30 వేలు దాకా పారితోషకం ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా గుంటూరు లో ఈ దందా నడుస్తున్న జిల్లా వైద్య అధికారులు మొద్దు నిద్రలో ఉండడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మొద్దు నిద్రలో జిల్లా వైద్యశాఖ అధికారిణి..?..** రాష్ట్రాలను కుదిపేసిన హైదరాబాద్ నగరంలోని సృష్టి ఫెర్టిలిటీ సంఘటన.. సంతాన సాఫల్య కేంద్రాలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రక్క రాష్ట్రాలను కూడా కుదిపేసిన సృష్టి ఘటన ఏపీ ని కుదిపేసినా కూడా జిల్లాల లోని ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం సంతాన సాఫల్య కేంద్రాలను సందర్శించి రికార్డ్స్,లాబ్స్ ను పరిశీలించిన దాఖలాలు లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ కేంద్రాల నుండి రూ.లక్షల్లో నెల నెల ముడుపులు అందుతున్నాయని అందుకే మొద్దు అధికారులతో పాటు ఉన్నతాధికారులు మొద్దు నిద్రలో చలనం లేనట్లుగా వ్యవహరిస్తున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జిల్లా ఆరోగ్య శాఖలో కిందిస్థాయి వైద్య సిబ్బంది కి కూడా నెల నెల ఫెర్టిలిటీ సెంటర్ల నుండి మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆరోగ్య శాఖ మంత్రి గుంటూరు లో ఉన్న సంతాన సాఫల్య కేంద్రాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించాలని పలువురు కోరుతున్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ రక్షణ కవచం

**రూ.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందుతోంది. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షగా నిలుస్తోంది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో పేదింటికి వైద్య సహాయం నడిచి వస్తోంది. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి పెన్నిధిగా మారింది. స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.49 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి రక్షణ కవచమని అన్నారు. రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట సంజీవనిలా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అనారోగ్యానికి గురైన పేదలు ప్రభుత్వాస్పత్రులకు వెళితే అక్కడ సరైన వసతులు ఉండేవి కాదని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యశాలలను సంప్రదిస్తే అక్కడ అయ్యే ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. ఆ అప్పులు తీరాలంటే వారి తమ ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవాలని ప్రజలు మొరపెట్టుకుంటే ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. దీంతో ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి పేదల పెన్నిధిగా మారిందని తెలిపారు.

# మంత్రి లోకేష్ చొరవతో మూడు దశాబ్దాల కలకు సాకారం

**– ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి**
**– ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మూడు దశాబ్దాల నాటి నియోజకవర్గ పేద ప్రజల కల సాకారం కానుందని, ఏడాదిలోగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన చినకాకాని క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సుమారు రూ. 139 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ఇటీవల వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారని, ఆనాటి నుంచి నిర్మాణ పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసి ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# నవ్య నగరం మంగళగిరిలో గుంతల రహదారులకు మోక్షం

**– మరమ్మతు పనులు ప్రారంభం**
**– మంత్రి నారా లోకేష్ కు వాహనదారుల కృతజ్ఞతలు**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నవ్యనగరం మంగళగిరిలో గుంతల రహదారులకు మోక్షం కలుగనుంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు బీటీ రహదారులు గుంతలమయంగా మారాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలను గమనించని పలు వాహనదారులు తమ వాహనాలు అదుపుతప్పి గాయాల భారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుంతల రహదారులకు మరమ్మతులు నిర్వహించేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ నిధులు సుమారు. రూ. 1.50 కోట్లతో ఇటీవల రహదారి గుంతలు పూడ్చే వాహనం (పాత్హోల్ రోడ్ రిపేరింగ్ మొబైల్ వాహనం)కొనుగోలు చేశారు. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసం వద్ద ఇటీవల జరిగిన కార్యక్రమంలో వాహనాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నగరంలోని గౌతమ బుద్ధారోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా చినకాకాని వై జంక్షన్ వద్ద ఉన్న నేతన్న సర్కిల్ వద్ద నుంచి ఎయిమ్స్ ఆసుపత్రి వరకూ గౌతమ బుద్ధా రోడ్డు గుంతలకు మరమ్మతులు చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని బీటీ రహదారి గుంతల పూడ్చివేతకు శ్రీకారం చుట్టడం పట్ల పలువురు వాహనదారులు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మాచర్లలో కదం తొక్కిన కలం కార్మికులు

**– పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు**




**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్లలో కలం కార్మికులు కదం తొక్కారు. జర్నలిస్టులకు సంబంధించిన తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో పట్టణ పురవీధులు మారుమ్రోగాయి. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే మాచర్ల పట్టణంలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులోని కేబుల్ కార్యాలయం వద్ద నుండి పార్క్ సెంటర్ మీదుగా ప్లకార్డులు, యూనియన్ జెండాలు చేతబూని తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని హెల్త్ కార్డు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఏ ప్రభుత్వం వచ్చినా జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి అమ్ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమెల రూబెన్, డిబిఎస్ఎస్ వ్యవస్థాపకులు కుక్కమూడి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్, కందుకూరి మధు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,ఐజెయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపియూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కోశాధికారి గుట్లపల్లి వెంకటప్పయ్య, జిల్లా సెక్రెటరీ మాగులూరి రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, సామ్నా రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, బాహాటం శేషగిరి రాజు,సీనియర్ జర్నలిస్టులు ఎమ్మెస్ నాగేశ్వరావు, బాలబోయిన పాపారావు, పల్నాడు జానీ, తుమ్మెపల్లి సాంబశివరావు ఉప్పుతోళ్ల రమేష్, ఓరుగంటి చెన్నకేశవరావు, టీవీ9 ఖాసీం, పాటిబండ్ల కేశవ, పావులూరి సతీష్, నంద్యాల చెన్నారెడ్డి, ఎల్ సంతోష్, కరిముల్లా, ఇమామ్, ఉదయ్ కిరణ్,అక్బర్, చిన్నా నాయక్, బొడ్డు శ్రీనివాసరావు, బూతుకూరి చంద్రారెడ్డి, ఉప్పు ప్రసాదు,ఇల్లూరి పుల్లారెడ్డి, రాచమంటి ఆదివిష్ణు యాదవ్, బచ్చు రాజ్ కుమార్,బంక నాగేశ్వరరావు, మేడారం బ్రహ్మచారి, ముక్కంటి, కాశిబోయిన శివశంకర్, ఐఎన్ బి జాని భాష,కోవూరి శ్రీనివాసరావు, షేక్ జానీభాష, కోటయోహాన్, పాగళ్ల పూర్ణచంద్రరావు, చంద్రశేఖర్, తవిటి శ్రీకాంత్, పేర్ల వెంకటేశ్వర్లు, మాచర్ల రత్నం, మాచర్ల రాజరత్నం, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు యాదవ్, బీర్నేడి శ్రీనివాసరావు, యువతరం రవికుమార్, ప్రజారక్ష రవికుమార్, పగిడిపల్లి విజయ్ బుట్టి అక్కయ్య, మల్లికార్జున్, బి.హనుమంత రావు,కొరటా రాంబాబు, రెంటచింతల శ్రీనివాసమూర్తి, తుమ్మా రాజారెడ్డి, కారంపూడి అల్లి కరుణాకర్,పత్రి సురేష్,బిట్ర రామకృష్ణ,శివ, ఏసుబాబు, పోలేపల్లి ఆనంద్, కంభంపాటి ప్రేమ్ కుమార్, పాశం వెంకటేశ్వర్లు, సుభాని,భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై మోపిన విద్యుత్ భారాలు రద్దు చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగ దారుల ప్రజావేదిక తెనాలి ఆధ్వర్యంలో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను జిల్లా ప్రజా ఐక్యవేదిక నాయకులు భవన్నారాయణ ప్రారంభించి మాట్లాడుతూ పాలకులు విద్యుత్ చార్జీలు పెంచుట లేదని చెబుతున్నా వాస్తవానికి ఆ భారం ప్రజలు అనుభవిస్తూ వున్నారని తెలిపారు. గడిచిన కాలానికి ఇప్పుడు అదనపు చార్జీలు వసూలు ఎలా వేస్తారని ప్రశ్నించారు. పాలకులు, ప్రతిపక్షం ఒకరిని ఒకరు విమర్శించుకోవడం తప్ప ప్రజల మీద భారాలు మోపడంలో తేడా వుండదు అని చెప్పారు. అదానీ, షిర్డీ సాయి కంపెనీలతో వైసిపి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూటమి ప్రభుత్వం ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ అభిప్రాయాలు తో సంబంధం లేకుండా విద్యుత్ వినియోగ దారుల ప్రజా ఐక్యవేదిక రాష్ట్ర స్థాయిలో ఏర్పడిందని చెప్పారు. ఆ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 3 న సదస్సు, నేడు ధర్నా కార్యక్రమం చేపట్టామని చెప్పారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని ముఖ్యమంత్రికి ప్రజలు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఏ డి ఈ బోరుగడ్డ అశోక్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేన్ వాలి, నాయకులు అహ్మద్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, ముఠా కార్మికసంఘం నాయకులు, సుబ్బయ్య, శేషగిరిరావు, శ్రీనివాసరావు, మోహన్ చిన్ని, పోస్టల్ నాయకులు రిటైర్డ్ నాయకులు శంకరరావు, సుబ్రహ్మణ్యం, ఆదినారాయణ, భవన నిర్మాణ సంఘం నాయకులు నాని, చిన్ని రవికుమార్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో విఏఏలు భాగస్వామ్యం కావాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయంలో జరిగిన విఏఏవిహెచ్ఎ శిక్షణ కార్యక్రమంలో రసాయనాలు వాడటం వలన భూమి సారవంతం కోల్పోయి భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ తరుణంలో ప్రకృతి వ్యవసాయ విధానములో పంటలను రైతులు సాగు చేసే ప్రక్రియలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్స్ కూడా భాగస్వామ్యం కావాలని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయం. హెచ్. ర్ సౌజన్యలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాల పరిస్థితుల ప్రకారం రసాయనాలు వీడి, ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను పండించడం వలన భూమి ఆరోగ్యంగా ఉండి రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం అనేది ప్రకృతి సిద్ధమైన వనరులతో సాగు చేసే పద్ధతి. ప్రకృతి వ్యవసాయం చేయటం వల్ల భూసారం పెరిగి నీటి నిల్వ సామర్థ్యం మెరుగవుతుంది. అలాగే తెగుళ్లు సహజ నివారణ లభించి పంటల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ విధానంలో పండించిన పంటలు ఆరోగ్యంగా ఉండి, వినియోగ దారులకు కూడా నాణ్యతమైన ఆహారం అందుతుంది. రైతుల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని కాపాడే శక్తి ప్రకృతి వ్యవసాయానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా హెచ్. ఆర్. సౌజన్య లక్ష్మి నందకుమార్. భేబి రాణి. అంజలి రొంపిచర్ల నరసరావు పేట మండలాల వి ఏ ఏ లు వి. హెచ్ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఎ.ఎస్ కళాశాలలో స్టూడెంట్ టూ ఎంటర్ప్రెన్యువర్ వర్క్ షాప్



**పెద నందిపాడు, మేజర్ న్యూస్ :**

ప్రతి విద్యార్థి ఎంట్రప్రెన్యూర్ గా ఎదగాలంటే ఇటువంటి వర్క్ షాప్ లకు తప్పక హాజరు కావాలని రిసోర్స్ పర్సన్ అజేయ్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ టూ ఎంటర్ప్రెన్యువర్ ప్రోగ్రాం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రిసోర్స్ పర్సన్స్ గా అజేయ్ మాట్లాడుతూ ,గవర్నమెంట్ ఈ – మార్కెట్ ప్లేస్, రిజిస్ట్రేషన్, ప్రోడక్ట్ అండ్ సర్వీస్ క్యాట్ లాగ్ క్రియేషన్, బిడ్డింగ్ ప్రాసెస్, రిజర్వు ఆక్షన్స్, ఆర్డర్ ఫుల్ఫిల్మెంట్, ఇన్వాయిసింగ్ అండ్ పేమెంట్ సిస్టమ్స్. కంప్లియన్సు, సర్టిఫికేషన్స్, అండ్ క్వాలిటీ స్టాండర్డ్స్ వంటి అంశాలమీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఈశ్రీ అఖిల్ బోర్డు అఫ్ డైరెక్టర్స్ WHRC (వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్), మంగళగిరి, శ్రీమతి షేక్ జానీమూన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. వీరరాఘవయ్య, ఫీజికల్ డైరెక్టర్ డా. పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కావాలనే పత్రికలకు తమపై తప్పుడు సమాచారం

**– లైంగిక వేధింపుల కేసులో సస్పెండు అయిన ఉద్యోగి ఆరోపణల్లో నిజం లేదు**
**– ఉన్నతాధికారుల సూచనలమేరకే బదిలల సమయంలో ఓవర్ డ్యూటీ చేశాం**
**– జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక**



**గుంటూరు మేజర్ న్యూస్:** "మా ఇష్టం... మేం చెప్పింది చేయాల్సిందంతే..!' దందాలకు పాల్పడుతున్న గుంటూరు, పల్నాడు జిల్లాల విద్యా శాఖ అధికారులు సిత్రం, మానసిక క్షోభకు గురవుతున్న డీఈఓ కార్యాలయాల సిబ్బంది, ఈ డి ఈ వోలు మాకు వద్దు బాబోయ్.., ప్రతి రాత్రి 9 గంటల వరకు ఆఫీస్ పనులు చేయాల్సిందే, ఇద్దరు డి ఈ వోలు ప్రభుత్వ కార్యాలయాలను లంచాల కేంద్రంగా మార్చారు. వాపోతున్న ఉద్యోగులు, ఉద్యోగులను తీవ్రంగా వేధిస్తున్న గుంటూరు పల్నాడు డీఈవోలు అను వార్తపై గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారులు వివరిస్తూ తామెప్పుడూ కార్యాలయ సిబ్బందిని ఎవ్వరినీ ఇబ్బంది పెట్టలేదన్నారు. , గిట్టని వారు కావాలనే సదరు పత్రికకు తప్పుడు సమాచారం ఇచ్చారని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ. రేణుక మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఫైల్స్ కూడా ఎప్పటికప్పుడు చూసి వెంటనే సిబ్బందికి పంపడం జరుగుతుందని, కార్యాలయములో పనిచేసే ఒక ఆఫీస్ సబార్డినేట్ అనారోగ్యముతో బాధపడుతుంటే తమ కుటుంబ సభ్యురాలిగా భావించి ఆర్థిక సహాయం చేయటం జరిగిందని వివరించారు. అంతేగాకుండా తమతోబాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా నేరుగా ఆర్థిక సహాయం చేయటం జరిగిందన్నారు. కార్యాలయంలోని సిబ్బందిని లైంగికంగా వేధించిన కేసులో గతంలో సస్పెండు అయిన జూనియర్ అసిస్టెంట్ ఇటీవల బదిలీల్లో తను కోరుకున్న ప్రాంతానికి బదిలీ చేయలేదనే నెపంతో విద్యాశాఖ అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖను బజారుకు ఈడ్చి తన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కొంతమంది సహాయముతో రకరకాల ఆరోపణలు చేయిస్తున్నారని వివరించారు. తాము ఏ ఒక్కరినీ మానసిక క్షోభకు గురిచేయలేదని తెలిపారు. కార్యాలయ సిబ్బందిని ఎవ్వరినీ సాయంత్రం 9.00, గంటల వరకూ ఉండమని ఏనాడూ ఆదేశించలేదన్నారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన పనులు పూర్తి చేయడానికి, ఆఫీసులో పని ఎక్కువగా ఉన్న సమయంలో 9.00 గంటల వరకు కొన్నిసార్లు ఉండవలసివస్తుందని చెప్పారు. అందరి సహకారంతో కౌన్సిలింగ్ జరిపిన రోజులు కూడా ఉన్నాయన్నారు. కావున సదరు పత్రికలో వచ్చిన వార్త నిరాధారమైందని ఆమె చెప్పారు.

# ఎమ్మెల్యే ధూళిపాళ్లపై ఆరోపణలు అవాస్తవం

**– తక్కెళ్ళపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మచ్చలేని రాజకీయ చరిత్ర గల కుటుంబం నుంచి దివంగత నేత మాజీ మంత్రి ధూళి పాళ్ల వీరయ్య చౌదరి రాజకీయ వారసుడిగా వచ్చి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తూ ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై కొందరు చేస్తున్న ఆరోప ణలు అవాస్తవమని పెదకాకాని మండల పరిధిలోని తక్కె ళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు మంగళవారం తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై పొన్నూరు నియోజకవర్గ సమగ్ర అభివృ ద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పై ఇటీవల కాలంలో కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారానికి తెర లేపారని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా తక్కలపాడు గ్రామానికి చెందిన మోహపర్తి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో తనకున్న ఎకరం పొలంలో 30 సెంట్లలో కరోనాకు ముం దు కెనరా బ్యాంకులో లోన్ తీసుకొని కళ్యాణ మండపాన్ని నిర్మించినట్లు తర్వాత కరోనా నేపథ్యంలో కళ్యాణ మండ పం మూతపడటంతో బ్యాంకు చెల్లించవలసిన రుణం చెల్లించకపోవడంతో బ్యాంకు వారు ఇటీవల కళ్యాణ మం డపాన్ని వేలం వేయడానికి నిర్ణయించుకున్నారని ఈ నేప థ్యంలో సింగిల్ టెండర్ తో నాలుగు కోట్ల విలువ చేసే కళ్యాణ మండపాన్ని ఒక కోటి 70 లక్షలకే బ్యాంకు వారు, వేలం పాట పాడేవారు కుమ్మక్కై వేలం నిర్వహించారని దీంతో తనకు అన్యాయం జరిగిందని తన ఆస్తి విలువ నాలుగు కోట్లు అయితే కేవలం ఒక కోటి 70 లక్షలకే వేలంపాట ద్వారా విక్రయించారని ఆవేదన చెందిన తాను ఆత్మహత్యకు ప్రయత్నించగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రాంబాబును వారించి ఇటు బ్యాంక్ అధికారు లతో అటు వేలంపాటలో కళ్యాణ మండపం దక్కించు కున్న తూర్పుగోదావరి జిల్లా భీమవరం కు చెందిన వారితో చర్చలు జరిపారని ఈ నేపథ్యంలో విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తూర్పు గోదావరి జిల్లా మాజీ ఎమ్మెల్యే రామరాజుకు విషయాన్ని తెలిపి ఇరుపక్షాలను కూర్చోబెట్టి మాట్లాడి న్యాయం చేయ వలసిందిగా సూచించారని తెలిపారు చర్చలు విఫలమ వడంతో వేలంపాట దక్కించుకున్న తూర్పుగోదావరి జిల్లా వాసులు కెనరా బ్యాంకు సిబ్బంది రిజిస్ట్రేషన్ కి సమాయ త్తం అవడంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పెద కాకాని రిజిస్టార్ కి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ కి కొంత సమయం తీసుకుని బాధితు డైన మోహపర్తి రాంబాబుకు న్యాయం చేయాలని కోరారు గ్రామంలో రాంబాబుకు అప్పు లు ఇచ్చినవారు చాలామంది ఉన్నారని వారందరికీ అన్యా యం జరిగిందని పేర్కొన్నారు ఇంతకంటే తన వ్యక్తిగత ఆస్తి వివాదంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు ఎలాంటి దురుద్దేశం లేదని కావాలని కొంతమంది ఆయ నపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తక్కెళ్ళపాడు గ్రామ పంచా యతీ పాలకవర్గం సభ్యులు నందిపాటి ప్రసాద్ మాట్లాడు తూ తక్కెళ్ళపాడు గ్రామంలో ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అన్యాయం జరిగిందని భావించిన ఎమ్మెల్యే ఆ కార్యకర్తకు న్యాయం చేయడా నికి ప్రయత్నిస్తే ఎమ్మెల్యే రిజిస్టార్ని బెదిరించారని వెంచర్లలో కమిషన్ తీసుకుంటు న్నారని దుర్మార్గమైన దుష్ప్రచారం చేయడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు తక్కెళ్ళపాడు గ్రామంలో జరిగిన సంఘటన గురించి క్షేత్రస్థాయిలో విచారించకుండా ఎమ్మె ల్యే పై అనుచిత రాతలు రాయడం సమంజసం కాదని పేర్కొన్నారు మరో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు ఛానల్ మాజీ డిసి నందిపాటి బసవయ్య మాట్లా డుతూ తక్కల పాడు గ్రామ పరిధిలోని పొలం అంతా కార్పొరేషన్ పరిధిలో ఉందని రాజధాని రాకముందే పొలా లకు మంచి ధరలు ఉన్నాయని అయితే గ్రామం చుట్టూ ఏర్పడుతున్న పొలాల వెంచర్లలో గాని కొనుగోలు అమ్మకా లలో గాని ఏనాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కలగ జేసుకోలేదని అటువైపు ఎమ్మెల్యే కన్నెత్తి కూడా ఎప్పుడూ చూడలేదని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కు మంత్రి పదవి రాకుండా అడ్డుకునే దుష్ప్రచారంలో భాగంగా ఆయనపై అబూత కల్పన రాతలు రాయిస్తున్నారని దీనిపైన పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్ ఈ విషయంపై లోతైన విచారణ జరిపి దీనికి కారకులు ఎవరో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ S C సెల్ అధ్యక్షులు కూచిపూడి రాజేష్ మాట్లాడుతూ తక్కెళ్ళపాడు గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉందని ఏ ఎలక్షన్ లో కూడా ఈ గ్రామం నుంచి అధిక మెజార్టీ ఇస్తుందని అలాగే గ్రామంలో ఎంతవరకు ఎలాంటి ఘర్షణ లేకుండా ప్రశాంతంగా ఉం టుందని తెలిపారు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ నియోజవర్గంలో ఏ అధికారి వద్ద డబ్బులు తీసుకోకుండా పోస్ట్ ఇచ్చినాముని వారికి మీరు ఎలాంటి డబ్బులు ఇవ్వ కుండా పని చేయించుకోవాలని సూచించారని తెలిపారు. ఎమ్మెల్యే చెప్పిన విధంగానే మేము అధికారులు దగ్గర పనులు చేయించుకుం టున్నామని చెప్పినారు. ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేసిన వారిపై విచారణ చేసి తగు చర్లు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్ బాబుకి విన్నవించుకున్నట్లు తెలిపారు ఉప్పాలపాడు గ్రామం MPTC మోపర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ మోపర్తి రాంబాబు కేసులో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఇటువంటి డబ్బులు అడగలేదని మా ప్రాంతం గుంటూరు సిటీ ఆనుకొని ఉంటుంది అని మా ప్రాంతం లో అనేకమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి ప్రైవేటు వెంచర్లు వేసుకుంటారని ఆ విషయాల్లో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఎప్పుడు జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు ఈ సమావేశంలో తక్కెలపాడు గ్రామపంచాయతీ ఉపసర్పం చ్ మోపర్తి వేణు కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ ప్రధాన కార్యదర్శి సుశీల్రావు మాజీ ఎంపీటీసీ మోపర్తి సంజీవ్ కుమార్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆలపాటి సంపత్ మాచవరపు మల్లికార్జున్ రావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ లో ఏ.ఐ.సి.టి.ఈ ఇండక్షన్ ప్రోగ్రాం



**గుంటూరు మేజర్ న్యూస్ :** తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే తమ ధ్యేయమని, నేటి తొలి అడుగు రేపటి ఆవిష్కర్తలుగా ఎదిగే లక్ష్యంతో, విద్యార్థులు సాంకేతిక, వ్యక్తిత్వ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. 2025–26 విద్యా సంవత్సర నూతన బ్యాచ్, బి. టెక్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు సోమవారం ప్రారంభమైన తరగతి బోధనను పురస్కరించుకొని కళాశాలలో నిర్వహిస్తున్న ఏ. ఐ. సి. టి. ఈ ఇండక్షన్ ప్రోగ్రాంను మంగళవారం నాడు ప్రారంభించారు. ఇందులో నిపుణులచే, ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్, ఉద్యోగ అవకాశాలు, అంకుర పరిశ్రమల స్థాపన, నూతన ఆవిష్కరణలు, మేధా శక్తి మెరుగుదల, నైతిక అంశాలు, సామాజిక సేవా, మానవ సంబంధాలు వాటి విలువలు, ఆరోగ్య సంరక్షణ మరియు వివిధ అంశాల మీద అవగాహన కార్యక్రమాలతో పాటూగా గీతాలాపన, సాంస్కృతిక నృత్యం, రంగోలి, ఫేస్ పెయింటింగ్, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ వంటి వివిధ వినోద కార్యక్రమాలను నిర్వహించారు. ఉన్నత విద్యా ప్రమాణా లతో కూడిన బోధనతో పాటూగా, నిపుణుల పర్యవేక్షణలో విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించడం ద్వారానే తమ కళాశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తూ, తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 85 శాతం మంది విద్యార్థులకు భారీ ప్యాకేజీలతో కూడిన ఉద్యోగాలు లభించడంతో పాటూ, ఉన్నత చదువులకు విదేశాలలోని ఉత్తమ యూనివర్సిటీలలో ప్రవేశాలు లభించడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ & కరెస్పాం డెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం తమ కళాశాల అందిస్తున్న మెరుగైన సౌకర్యాలను వినియోగించుకొని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని పేర్కొన్నారు. కౌన్సిలింగ్‌లో ఆర్. వి. ఆర్ & జె. సి. ఇంజనీ రింగ్ కళాశాలను ఎంపిక చేసుకున్న సందర్భంగా కళాశాల సిబ్బంది నూతనంగా ప్రవేశిం చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా శాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మిని స్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాసరావు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించారానికి చొరవ చూపండి



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పెదనందిపాడు లో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్స్ డే పేరుతో చేపట్టిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ హేనప్రియ, డెప్యూటీ తహసీల్దార్ కరీముల్లా లకు వినతిపత్రం అందజేశారు. తెనాలి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షుడు నరిశెట్టి వీరబద్రరావు, అధ్యక్షుడు జోగి ఆనంద్, జర్నలిస్ట్ లు బి వి ఎస్ రాజు, శివయ్య, శివ, ప్రకాష్, కాంతారావు, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు మాకొద్దు




**తెనాలి, మేజర్ న్యూస్ :** మా ఇంటికి పొలానికి స్మార్ట్ మేటర్ బిగించవద్దు. బిగించిన స్మార్ట్ మేటర్ తొలగించాలని కోరుతూ కొల్లిపర మండల మున్నంగి గ్రామంలో రైతులు మంగళ వారం ధర్నా నిర్వహించారు. సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. గతంలో మీట ర్లు స్థానంలో కొత్త మీటర్లు ఏర్పాటు చేసినప్పుడు ప్రభుత్వమే ఉచితంగా బిగించిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. ప్రస్తు తం స్మార్ట్ మేటర్లు బిగించేట్లయితే రూ. 9 వేలు నుంచి రూ. 18 వేలు వినియోగదారుడు చెల్లించే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఉదయం ఒక రేట్ సాయంత్రం ఒక రేట్ వర్షాకాలం ఒక ధర ఎండాకాలం ఒక ధర నిర్ణయం చట్టం వినియోగదారుల్ని ఇబ్బంది పెట్టడానికి పేర్కొన్నారు. బాగున్న మీటర్లు తొలగించాల్సిన అవసరం ఏముందని అలా అని మనుషుల్ని ప్రశ్నించాలని ఆయన కోరారు. స్మార్ట్ మీటర్ల కారణంగా వ్యవసా యానికి ఉచిత విద్యుత్తు ఉండదని ఇన్నాళ్లు ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అందుతుందని భవిష్యత్తులో ఇది రద్దు అవుతుందని తెలిపారు. అదాని కంపెనీకి మేలు చేసింది కే విద్యుత్తు వినియోగదారులు జేబులు ఖాళీయేట్లు చేస్తున్నారని ఆయన తెలి పారు. సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొమ్మారెడ్డి రంగారెడ్డి ఆరిగ బోస్ రెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కుళాయిలు ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** సమాజసేవలో ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళు తున్న సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ సభ్యులు అభినందనీయులని మండల తహశీల్దార్ కే. వి. గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక నరేంద్రదేవ్ కాలనీలో పుర పాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు త్రాగునీటికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి నూతనంగా ఏర్పాటుచేసిన మంచినీటిని పైప్‌లైన్‌ను తహశీల్దార్ కె. వి గోపాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ తెనాలి ఆధ్వర్యంలో విద్యార్థుల అవసరాలనుగుర్తించి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని తహశీల్దార్ గోపాలకృష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి సుధాకర్, ఆలపాటి కామేశ్వరరావు, డి. సత్యనారాయణ, ఏ. వి. సాంబశివరావు, ఓ. మార్కండేయులు, రామకృష్ణారెడ్డి, మణికాంత్, హకీమ్ జానీ, ఆలపాటి శివకుమార్, వెచ్చా నాగరాజురావు, మాడ సుబ్బారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


# పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60 మంది లబ్ధిదారులకు, 41 లక్షలు 69 వేలు చెక్కులను మంగళవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవి పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి కి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు , కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదాని స్మార్ట్ మీటర్లను ఇళ్లకు నిలిపివేయాలి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** విద్యుత్ రంగంలో ఆదానీ స్మార్ట్ మీటర్లను గృహాలకు అమర్చకుండా నిలుపుదల చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎన్ ధన లక్ష్మికి మంగళవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. స్మార్ట్ మీటర్లు నిలిపి వేయాలని, విధించిన వివిధ రకాల విద్యుత్ సుంకాలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు. గత ప్రభుత్వంలో ఈ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించి ఇప్పుడు ఏర్పాటు చేయటం సరైన చర్య కాదన్నారు. షాపులకు అమర్చిన స్మార్ట్ మీటర్లు కూడా వెంటనే ప్రభుత్వము తొలగించాలన్నారు. పాత మీటర్లను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి, రైతు సంఘం పెదకూరపాడు అధ్యక్షులు ఎం మస్తాన్రావు, ప్రతినిధులు పి శ్రీనివాసరావు, మంగమ్మ, యు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# వెంకట్రావు, పుల్లారెడ్డిలకు టీడీపీ శ్రేణుల సత్కారం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన వల్లభనేని వెంకట్రావును, మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఇతర టిడిపి నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి ని కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న సుమారు మూడు వేల మందికి మొదటి విడతగా శాశ్వత పట్టాలు ఇచ్చారని అన్నారు. రెండో విడతలో మరో మూడు వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. పేదవర్గాలకు రాష్ట్రం లో పంపిణీ చేస్తున్నంత పింఛన్ దేశంలో మరెక్కడ లేదని అన్నారు. టీడీపీ నాయకులు కళ్ళంబాపిరెడ్డి, మున్నంగి సంజీవ్ రెడ్డి, కేళి వెంకటేశ్వరరావు, పుల్లెపు భాస్కర్ రావు మాట్లాడుతూ ఏడాదిలోపే సుపరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబు చూపిన చొరవ, కూటమిలో మిగతా పక్షాలకు ప్రాధాన్యత ఇస్తూ ఒకేమాట – ఒకేబాట అనేలా పాలన సాగిన విషయాన్ని తాడేపల్లి పట్టణంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారని తెలిపారు. తాడేపల్లి పట్టణంలో మంత్రి నారా లోకేష్ కి భారీ మెజార్టీ తీసుకురావడంలో వల్లభనేని వెంకట్రావు ఎంతగానో కృషి చేశారని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్నంగి సంజీవరెడ్డి, పుల్లెపు భాస్కరరావు, కళ్ళం బాపిరెడ్డి, ఇట్టా పెంచలయ్య, కేళి వెంకటేశ్వరరావు, అద్దంకి మురళి, మండవ గోపాలరావు, కొర్ర పాటి రమణ, కంచర్ల శివ ప్రసాద్, కొర్రపాటి విజయకుమార్, తాడి బోయిన భాస్కర్, తోట సాంబశివరావు, వంగర శంకర్రావు, దాసరి పాండు, తాడి బోయిన గోపి, చాంద్ బాషా, నక్క నవీన్ రాజా, అడపా నరేష్, షేక్ నాగూర్ వలి, దేవుళ్ళ ప్రసాద్, సింకా శ్రీనివాసరావు, తురక దుర్గారావు, సూరగాని కిరణ్, కంభం సాయి చంద్, దర్శి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల వేధింపులతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అత్మహత్యాయత్నం

**– సమ్మెలో పాల్గొన్నందుకు వేధింపులు**
**– తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు**

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ అధికారుల వేధింపులు తాళలేక తెనాలి పురపాలక సంఘంలో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఎలుకల మందు సేవించి అత్మహత్యకు ప్రయత్నించాడు. ముందుగా సెల్ఫీ వీడియోతో అత్మహత్యకు పాల్పడటం తెనాలిలో మంగళవారం కలకలం సృష్టించింది. తాను సీఐటీయు నాయకుడిగా పనిచేస్తుంటంతో అధికారులు క్షక్ష్య కట్టి వేధించటంతో పాటు వేతనం కోత పెడుతున్నట్లు వీడియోలో ఆరోపించారు. విధిలేని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని ఆరోపించాడు. బాధితుడి కధనం ప్రకారం తెనాలి ఐతానగర్‌కు చెందిన చొప్పర దిలీప్ కుమార్ (34) వీఎస్ఆర్ కళాశాల సమీపంలోని రక్షిత మంచినీటి పథకం హెడ్ వాటర్ వర్క్సులో ఫిట్టర్ ఆపరేటర్‌గా ఎనిమిది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నాడు. హెడ్ వాటర్ వర్క్సు విభాగాన్ని తెనాలి పురపాలక సంఘంలో డీఈగా పనిచేస్తున్న కె.శ్రీనివాసులు పర్యవేక్షిస్తుంటారు. కొద్దినెలల నుంచి ఆయన తనను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని దిలీప్ ఆరోపిస్తున్నాడు. ఇటీవల హెడ్ వాటర్ వర్క్సు ఆవరణలో నీరు రావటం వల్ల తనను, తనతో పాటు పనిచేసే వారి నుంచి సంజాయిషీ లేఖలు తీసుకున్నారని తెలిపాడు. గత నెలలో సమస్యల పరిష్కారం కోసం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేసిన సమ్మెలో తాను సీఐటీయు నాయకుడిగా కీలకంగా వ్యవహరించడం వల్ల తనను మరింత వేధింపులకు గురి చేసినట్లు చెప్పాడు. తనకు నెలకు రూ. 15వేల వేతనం అని పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు పోను రూ. 13,008 నగదు ప్రతినెల అందుతూ ఉంటుందన్నాడు. జూన్ నెలలో విధులకు హాజరు అయిన తనకు అటెండెన్స్ వేయకుండా రూ. 8వేలు, జులైలో రూ. నాలుగు వేల వేతనం వేశారని వివరించారు. దీనిపై మంగళవారం ఉదయం హెడ్ వాటర్ వర్క్సుకు వచ్చిన డీఈని ప్రశ్నిస్తే తనను దుర్భాషలాడారాని తెలిపారు. ఇలా వేతనం తక్కువ ఇస్తే అత్మహత్య చేసుకోక తప్పదని ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపాడు. దీంతో డీఈ తన పేరు



వ్రాసి ఆత్మహత్య చేసుకో నాకేమి టంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు బాధితులు చెప్పాడు. విధిలేని పరిస్థితుల్లో తాను సెల్ఫీ వీడియోను తీస్తూ ఎలుకల మందు తీసుకున్నట్లు చెప్పాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతడిని జిల్లా వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఎటువంటి ప్రాణపాయం లేదని వైద్యులు తెలిపారు. తాను ఆత్మహత్య చేసుకోవడానికి డీఈ కె.శ్రీనివాసులు, హెడ్ వాటర్ వర్క్సులో పనిచేసే షేక్ జానీభాషా, షేక్ జిలానీ భాషా, సతీష్‌లే కారణమని టుటౌన్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జిల్లా వైద్యశాలకు వెళ్ళి బాధితుడిని పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం హెడ్ వాటర్ వర్క్సులోని మోటర్లు ఆన్‌చేసి వదిలేయటం వల్ల నీరు ఆవరణలో చేరిందని తెనాలి మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. ఆ సమయంలో విధులలో ఉన్న చొప్పర దీలీప్‌కు పన్షిమెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో కొద్ది రోజులు విధులకు హాజరుకావద్దని డీఈ శ్రీనివాస్ సూచింటం జరిగిందన్నారు. అయిన అతడు విధులకు హాజరు కావటంతో ఉన్నతాధికారులను కలిసి రావాలని డీఈ మంగళవారం ఉదయం సూచించినట్లు చెప్పాడు. ఘటన జరిగిన విషయం తెలియగానే అన్ని కోణాలలో విచారణ జరుపుతున్నామన్నారు.

# దుగ్గిరాల మండల గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పేద కొండూరు గొడవర్రు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పంట సాగు హక్కు పత్రం పొందాలని ఏవో ఆర్ విజయబాబు తెలిపారు . రైతు గుర్తింపు కార్డులు వలన ఈ పంట నమోదు, పంట నష్టపరిహారం, ఎరువులు ,విత్తనాలు, పంట రుణాలు, పంటల బీమా ,జీవన ఎరువులు తదితర సేవలు , వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా పొందగలర ని తెలియజేశారు. కౌలు గుర్తింపు కార్డు కలిగిన రైతులు జేఎల్జి గ్రూపులుగా ఏర్పడి రైతు సేవా కేంద్రాల ద్వారా పంట రుణాలు బ్యాంకుల ద్వారా పొందగలరని తెలిపారు. రైతులు వరి పంటకు బీమా చేయించుకోవాలని తెలియజేశారు. ఎకరానికి 800 రూపాయలు చెల్లించి సమీప కామన్ సర్వీసెస్ సెంటర్స్‌లో బీమా చేసుకోవాలని సూచించారు. రాయితీపై పశుగ్రాస విత్తనాలు కొరకు పశుసంవర్ధక సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ ప్రజ్ఞానబాబు, పశు వైద్యాధికారి ఎస్. సతీష్, వి. ఏ. ఏ .సాయి కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి బాటలు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం రావిపాడు నుంచి సంతగుడిపాడు వరకు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాబార్డ్ నిధులతో రూ. 1.75 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం గణనీయమైన నిధులు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో 2,000 కి.మీ. కొత్త రహదారుల నిర్మాణం కోసం రూ. 1,000 కోట్లు, దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం రూ. 500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 1,883 కి.మీ. రహదారుల నిర్మాణానికి రూ. 85,000 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదించగా రాబోయే రెండేళ్లలో రూ. 1 లక్ష కోట్లు కేటాయించేందుకు కేంద్రం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు కొల్లి బ్రహ్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ రహదారి అభివృద్ధి పనులు స్థానిక సంచార వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు ప్రాంతీయ మౌలిక వసతులను బలోపేతం చేస్తాయని అధికారులు తెలిపారు.



# జర్నలిస్టు సమస్యలపై పోరుబాట

**– మాచర్లలో కదం తొక్కిన కలం కార్మికులు**
**– జర్నలిస్టుల డిమాండ్స్ తో మాచర్ల పురవీధులలో హోరెత్తిన నినాదాలు**
**– పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు**

**మాచర్ల మేజర్ న్యూస్ :**

మాచర్లలో కలం కార్మికులు కదం తొక్కారు. జర్నలిస్టులకు సంబంధించిన తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో పట్టణ పురవీధులు మారుమ్రోగాయి.




ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే మాచర్ల పట్టణంలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులోని కేబుల్ కార్యాలయం వద్ద నుండి పార్క్ సెంటర్ మీదుగా ప్లకార్డులు, యూనియన్ జెండాలు చేతబూని తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని హెల్త్ కార్డు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అమ్ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమెల రూబెన్, డిబిఎస్ఎస్ వ్యవస్థాపకులు కుక్కమూడి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్, కందుకూరి మధు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి





విద్యాధరణి మురళి, ఐజెయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపియూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కోశాధికారి గుట్లపల్లి వెంకటప్పయ్య, జిల్లా సెక్రెటరీ మాగులూరి రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు,

# ఎంపీపీని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేశారని అరెస్టుకు నిరసనగా పొన్నూరు నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు మంగళవారం పెదకాకాని పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ సివిల్ కేసును కావాలని క్రిమినల్ కేసుగా మార్చి ఎంపీపీని అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని ఎంపీపీని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొంత సేపటి తరువాత పెదకాకాని పోలీసులు ధర్నాచేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో కూర్చో బెట్టారు అనంతరం సొంత పూచిక త్తుపై విడుదల చేశారు.

# వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మీపతి కోరారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నెన్స్ పై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాట్సప్ సేవలను వివరించారు. తొలుత ర్యాలీని ఆయన పురపాలక సంఘ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుండి ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ చౌక్ చేరుకుంది. అక్కడ మానవహారం నిర్వహించి వాట్సాప్ గవర్నర్ ద్వారా ప్రభుత్వం అందించే సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం నరసజరావుపేట మండలంలోని గోనేపూడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో సరదాగా ముచ్చటించి, వారికి సరదాగా పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ, తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వ సహాయం వారి కుటుంబాలకు అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులతో సమీపంగా సంభాషించిన ఎమ్మెల్యే, విద్యా మరియు సంక్షేమ పథకాలపై అవగాహన పెంచేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేశారు.






# పి4 సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చీఫ్ విప్ జీవి




**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగమైన పి4 విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం అధికారులతో మీడియా సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన స్ఫూర్తితో నియోజకవర్గంలోని 100 పేద కుటుంబాలను తాను దత్తత తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినుకొండ పట్టణంతోపాటు, గ్రామాల్లో అధికారులు బంగారు కుటుంబాలను గుర్తించి దత్తత తీసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తూ పేదరిక నిర్మూలనకు పాటుపడాలని కోరారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొత్తూరులో తల్లిపాల వారోత్సవాలు




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పరిధి పొత్తూరు అంగన్ వాడి సెంటర్ లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమాన్ని అంగన్ వాడి టీచర్ లు అంజమ్మ, మీనా, లక్ష్మీ, ప్రశాంతి, కమలమ్మ నిర్వహించారు. కార్యక్రమంలో వెస్ట్ సెక్టార్ సూపర్వైజర్ జ్యోతి, ఏఎన్ఎం ప్రియాంక, మహిళా పోలీస్ శాంతి, పిల్లల తల్లులు, ఆషా వర్కర్ లు పాల్గొన్నారు.

# ప్రజలపై పెనుబారం మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మున గోటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మరింత దోపిడీ చేయడానికి స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రవేశపెట్టారని దీనివలన వినియోగదారులపై అదనపు భారము భద్రత లేనటువంటి విద్యుత్ సౌకర్యాన్ని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణ పేరుతో కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలకు పూనుకుంది నిబంధన వల్ల దేశంలోనే ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్ల బిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు ధారాధత్తం చేయాలని ప్రభుత్వం పూనుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు అప్పులు ఎర్ర చూపించి లొంగ తీసుకుంటుందని గత వైసిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు పెట్టిందని వాటిని మారుస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందని అన్నారు. ఆనాడు స్మార్ట్ మీటర్ల పగలగొట్టాలని చెప్పిన తెలుగుదేశం నేతలే నేడు మీటర్లు బిగించాలని అంటుంది. బడా కంపెనీలకు దోచిపెట్టడం జేబులు నింపుకోవడం వినియోగదారులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చల్లపల్లి పానయ్య ,దొడ్డ రాజు, సిగ్గు వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని, నాగేశ్వరరావు,నాని తదితరులు పాల్గొన్నారు.



# పెదకాకాని ఎంపీపీ అరెస్ట్



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తుళ్ళి మిల్లి శ్రీనివాసరావు మంగళవారం పెదకాకాని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు పెదకాకాని సిఐనారాయణస్వామి తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో వైయస్సార్ జలకళ పథకం ద్వారా పేదలకు ఉచితంగా బోర్లు వేయాల్సిన పథకంలో అవకతవకలు జరిగినట్లు పెద్ద మొత్తంలో డబ్బులు చేతిలో మారినట్లు తులిమిల్లి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసరావును అరెస్టు చేసినట్లు తెలిపారు నిబంధనల ప్రకారం బోర్లు 200 అడుగులు వేయాల్సి ఉండగా 100 అడుగుల వేయడం బోర్లకు ఉపయోగించే పైపుల గేజు తక్కువ రకం గేజ్ పైపులను ఉపయోగించడం ద్వారా ఒక కోటి 80 లక్షల ప్రభుత్వ నిధులలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగినట్లు డబ్బులు చేతులు మారినట్లు బ్యాంకు ఖాతాల ఆధారాలతో కేసును నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు ఈ కేసులో మరో ఐదుగురిని అరెస్టు చేయాల్సి ఉన్నట్లు సీఐ తెలిపారు.

పి4 సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చీఫ్ విప్ జీవి..

వినుకొండ మేజర్ న్యూస్:రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగమైన పి4 విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం అధికారులతో మీడియా సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సీఎం వీడియో కాన్ఫరెన్స్ కి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన స్ఫూర్తితో నియోజకవర్గంలోని 100 పేద కుటుంబాలను తాను దత్తత తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినుకొండ పట్టణంతోపాటు, గ్రామాల్లో అధికారులు బంగారు కుటుంబాలను గుర్తించి దత్తత తీసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తూ పేదరిక నిర్మూలనకు పాటుపడాలని కోరారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్ల పేదలకు నష్టం : తోట




**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలో సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సబ్ స్టేషన్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మరింత దోపిడీ చేయడానికి స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రవేశపెట్టారని, దీనివలన వినియోగదారులపై అదనపు భారము, భద్రత లేనటువంటి విద్యుత్ సౌకర్యాన్ని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు . కేంద్రంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణ పేరుతో కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలకు పూనుకుంది నిబంధన వల్ల మార్చేసింది దేశంలోనే ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్ల బిగించాలని రాష్ట్రాలను ఆదేశించింది. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు ధారాధత్వం చేయాలని ప్రభుత్వం పూలుకుంటుంది . రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు అప్పులు ఎర్ర చూపించి లొంగ తీసుకుంటుందనీ, గత వైసిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు పెట్టిందనీ, వాటిని మారుస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం జనసేన ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందన్నారు. ఆనాడు స్మార్ట్ మీటర్ల పగలగొట్టారని చెప్పిన తెలుగుదేశం నేతలే నేడు మీటర్ల బిగించాలని అంటుంది బడా కంపెనీలకు దోచిపెట్టడం జేబులు నింపుకోవడం వినియోగదారులను దండుకోవటం వీరందరూ దోషులే ముందు కార్యాలను ఆ తర్వాత వ్యాపార సంస్థలకు మీటర్ల బిగించారు ఇప్పుడు వీళ్లకు పిలుస్తామంటున్నారు మీ వీధిలో పేటలో కాలనీలో అపార్ట్మెంట్లో అందరూ ఏకమవ్వండి మాకు ఉరితాడు బిగించే మీటర్ల వద్దని సంతకాలు పెట్టి అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వండి అని మీటర్ల వద్దని అడ్డుకోండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్ల విధానాన్ని నిర్మించుకోకపోతే రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్మార్ట్ మీటర్లు బిగించి పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు వసూలు చేస్తామని ఏనాడూ లేని విధంగా అధిక అధిక కరెంటు వాడే సమయం రాత్రి 6:00 నుండి 10:00 వరకు అధిక రేట్లు వసూలు చేస్తారంట అంటే పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు చలికాలం ఒక రేటు యాసకాలం మరొక రేటు ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచవచ్చు వినియోదారులని డబ్బులు గుంజుకోవటం తప్పితే మరో ఆలోచన లేదు ఈ మీటర్ కి అయ్యే ఖర్చు మొత్తం 10,000 అయితే దశలవారీగా 17 వేల వరకు మేటర్ అద్దె పేరు చేస్తున్నారు రాష్ట్రంలో రెండు కోట్ల రెండు కోట్ల మీటర్లు ఆదాని కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారు సుమారు 25 వేల కోట్ల రూపాయల భారాన్ని జనం పై నడుస్తున్నారు కాబట్టి ఇలాంటి విధానాల్ని అందరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో భక్తుల వెంకట్రావు ఓబులాపురం ఆంజనేయులు ఎస్ కే బాబు గుంటి నాగేశ్వరావు మిత్యబావి శివ కామా వెంకటేశ్వర్లు ఎలమంద పంది రమణయ్య మొదలగు ప్రజా సంఘాల నాయకులు , కార్మిక నాయకులు మునగపాటి ప్రసాదు రాజేంద్ర ,యలమంద లు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వెల్లడి
- గుంటూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి
- రాష్ట్రంలో 1065 తల్లులు పాలిచ్చే గదుల ఏర్పాటు
- అంగన్వాడీల ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, తల్లిపాల ప్రాధాన్యతను తెలియచేసే లక్ష్యంతోనే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు -2025 కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తో కలసి పాల్గొన్నారు. సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన తల్లులు చిన్నపిల్లలకు పాలిచ్చే గదిని, రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన చిన్నపిల్లలకు పాలిచ్చే గదుల ఫోటో ప్రదర్శనను మంత్రి , సూర్యకుమారి పరిశీలించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు -2025 సభను రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తో కలసి జ్యోతి వెలిగించి ప్రారంభించి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల -2025 ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ పిల్లలకు తల్లి పాలు ఇవ్వటం కలిగే ప్రయోజనాలపై విస్తృత స్థాయిలో అవగాహన కలిగించేందుకే ప్రతి సంవత్సరం ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు అగష్టు 01 నుంచి 07వ తేది వరకు నిర్వహిస్తున్నారన్నారు. . బిడ్డకు జన్మనిచ్చినఅరంగంట లోపే తల్లి ముర్రి పాలు త్రాగించటం ద్వారా నిమోనియో, డయేరియా ఇతర ఇన్ఫెక్షన్లు రావని , వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, పిల్లలకు కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టి బాల సంజీవనీని అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ , శిశు సంక్షేమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని 55,607 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికారం, విటమిన్ టాబ్లెట్లు, నిరంతరం వైద్యుల సూచనలు, సలహాలు, వైద్య పరీక్షలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1065 తల్లులు పిల్లలకు పాలిచ్చే గదులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బావి తల్లులైన బాలికలు తల్లిపాల ప్రాధాన్యత విద్యార్ధి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించటంతో పాటు, గర్భిణీలకు, చిన్నారులకు పంపిణీ చేసే పౌష్టికారహారం సకాలంలో సరఫరా చేయటం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి మాట్లాడుతూ తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయటం, తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధ్యాన్యత ఇద్దాం అనే నినాదంతో ప్రపంచ తల్లి వారోత్సవాలు 2025 నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలకు అత్యధిక ప్రాధన్యత వేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ తల్లి పాల వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలని. వివరించారు. అంగన్వాడీలు, ఆశాలు మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. తల్లి పిల్లలకు పాలు ఇవ్వటం వలన పిల్లల ఆరోగ్యంతో పాటు, తల్లికి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. జిల్లాలో పాలిచ్చే తల్లులకు బహిరంగ ప్రదేశాల్లో 11 పాలిచ్చే కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయటం జరిగిందని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో పిల్లలకు పాలిచ్చే కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సభలో రిటైర్డ్ డిఎంహెచ్ డా. కేశవులు తల్లి పాలు పట్టించకపోవడం వల్ల పిల్లలకు కలిగే అనర్ధాలు అంశంపై , మహిళా కళాశాల హోమ్ సైన్స్ ప్రొఫెసర్ డా. అనిత పిల్లలకు తల్లి పాలు పట్టించే విధానాలపై , ఎయిమ్స్ కమ్యూనిటీ , ఫ్యామిలీ మెడిసిన్ వైద్యులు డా. లిఖిత బెస్ట్ ఫీడింగ్ ప్రాముఖ్యతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్లు టీ ప్రవీణా, ఎం శిరీషా, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీపీజీ ప్రసునా, అంగన్వాడీ సూపర్వైజర్లు , కార్యకర్తలు , మహిళలు విద్యార్దులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాలకు బానిసలు కావద్దు


**ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గుంటూరు సాంబశివ పేట లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సుని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారన్నారు., చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని, క్యేన్సర్, , ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని సూచించారు. మత్తు పధార్ధాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. సరైన అవగాహన లేక మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న వారు ఎక్కువ మంది వున్నారని, ముందుగానే అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని హితవు పలికారు., విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుంద న్నారు. అది నేర ప్రవృత్తివైపు కూడా ప్రేరేపిస్తుందని అని అన్నారు ఈ అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

# రిజిష్ట్రేషన్ విధానంలో పలు సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వం

### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

### గుంటూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిశీలించిన మంత్రి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గుంటూరు కొరిటపాడు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. అర్బన్ మ్యుటేషన్ , రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వెంటనే ఇస్తున్న విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రయోగాత్మకంగా నాలుగు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అర్బన్ మ్యూటేషన్ , రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం రెండు విధానాలు అమలు చేస్తున్న అంశాన్ని పరిశీలించిన మంత్రి ముందుగా గుంటూరుకు చెందిన ఆలపాటి సుధాకర్ వారి భార్య అయిన ఆలపాటి నాగ లీలావతికి దఖలు దస్తావేజు ద్వారా ట్రాన్స్ఫర్ చేసిన విధానాన్ని పరిశీలించి , వారికి ట్రాన్స్ఫర్ చేసిన దస్తావేజులు నగరపాలక సంస్థలో పేరు మార్చిన సర్టిఫికేట్ ను అందజేశారు. అనంతరము రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ మరియు స్టామ్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 13 నెలల్లో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో పలు రకాల సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. మొట్ట మొదటిగా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో రెడ్ పోడియం ను తీసివేసి అందరూ సమానమనే భావన తీసుకువచ్చామన్నారు. ఎవరైన రిజిస్టర్ కొరకు వచ్చిన దగ్గరి నుండి వారికి డాక్యుమెంట్లు అందించే సమయం కేవలం ఒక గంట లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతున్నదని చెప్పినప్పటికి గుంటూరుకు చెందిన ఆలపాటి సుధాకర్ తన భార్య పేరున దఖలు దస్తావేజు ద్వారా కేవలం 15 నిమిషాల 30 సెకండ్లలో స్కాన్ , ఈకేవైసీ పూర్తి చేసి ట్రాన్స్ఫర్ దస్తావేజులు అందించినట్లు తెలిపారు. ఇది ఆనందకరమైన విషయమన్నారు. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సులభతరమైన విధానాలను అవలంబించి తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయటం జరుగుతున్నదన్నారు. అంతే కాకుండా పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. గతంలో స్లాట్ బుకింగ్ లు పెట్టడం జరిగిందని , పది నిమిషాల్లో స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయిచుకోవడం ద్వారా పని సులభతరం అవుతుందన్నారు. 1,14,000 డాక్యుమెంట్లను వినియోగదారులకు పంపిణీ చేయడం జరిగిందని , అలాగే సుమారు ఎనిమిది వేల మ్యారేజ్ సర్టిఫికేట్లను వారు అడగక ముందే వాట్సప్ ద్వారా వారికి పంపడం జరిగిందని , ఇది ఒక మంచి ప్రక్రియ అన్నారు. వాట్సప్ ద్వారా ఇంటి వద్దకే డాక్యుమెంట్స్ పంపిస్తున్నామన్నారు. డెవలప్మెంట్ జీపీఏ ఫీజు , పార్టనర్ షిప్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఆటో మ్యూటేషన్ అద్భుతమైన ప్రక్రియని ఎనీవేర్ రిజిస్ట్రేషన్ లో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్దడం జరుగుతుందన్నారు. గత పాలకులు ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పై తీసుకున్న విధానంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి విచారణ జరిపిస్తామన్నారు. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ పై చాలా మోసాలు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని , ఇకపై అక్రమాలు జరగకుండా పకడ్బంధీగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలు , ప్రజల శ్రేయస్సు కోరి ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ , సబ్ రిజిస్ట్రార్ ఎం. వేంకటేశ్వర రావు , కార్యాలయ సీనియర్ సహాయకులు ధరమ్ తేజ్ , కార్యాలయ సిబ్బంది , రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |